



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి : 4 - సంచిక : 222 - పేజీలు : 8

బుధవారం నవంబర్ 15, 2023 వెల : 5 రూ /-

Hyderabad, Nalgonda, Karimnagar, Warangal,Khammam,Vijayawada,Vishakapatnam,Tirupathi




6

## రాష్ట్రంలో మితిమీరుతున్న...
# ఎన్నికల ఖర్చు!

### భారీగా ధన ప్రవాహం

- ప్రధాన రాజకీయ పార్టీల ఎన్నికల ఖర్చు పది వేలకోట్లు.. దాటే అంచనాలు
- ఎన్నికల కమీషన్ నిఘా ▸▸ ఇప్పటికే గ్రామాలకు భారీ మొత్తంలో చేరిన నగదు
- సగటున ఒక్కో నియోజకవర్గానికి 5వేల కోట్లు ఖర్చు చేసే యోచనలో పార్టీలు
- గట్టి పోటీ ఉంటే అదనంగా... మరో రూ.20 కోట్లు..!
- సభలకు జనాల తరలింపులకే భారీ మొత్తంలో ఖర్చులు పెరుగుతున్న వైనం
- ఈ సభల కోసం పార్టీ ఫండ్స్ నుంచి దాదాపు రూ.150కోట్ల మేర ఖర్చు

తెలంగాణ ఎన్నికల్లో ధన ప్రవాహం భారీ స్థాయిలో ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. త్వరలో జరగబోయే ఎన్నికల కోసం ప్రధాన రాజకీయ పార్టీలు సుమారు10 వేల కోట్ల వరకు ఖర్చు చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రచారం కోసం ర్యాలీలు, సభల, సమావేశాలు, కార్యకర్తల కోసం పెట్టే ఖర్చు అంతా ఇంతా కాదు. ఇవి కాకుండా ఓటర్లను ప్రభావితం చేసేందుకు పెట్టే ఖర్చు పెద్ద ఎత్తులో ఉంటుంది.

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)

## ఏది రాయో, ఏది రత్నమో...
# తెలుసుకోండి

- బీఆర్ఎస్ గెలుపును టీఎస్‌లో ఎవరూ ఆపలేరు
- ఆగం కావద్దు : విశ్వాసం వ్యక్తం చేసిన కేసీఆర్

6



# వారికి బాగా బలిసింది

- కాంగ్రెస్ పార్టీ పై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు
- కాంగ్రెస్ 6గ్యారెంటీలు అంటే 6నెలలకు ఒక సీఎం గ్యారెంటీ
- కాంగ్రెస్ పార్టీకి డబ్బు సంచులు ఎక్కువ అయ్యాయన్న మంత్రి

6






## కేసీఆర్‌ను ఊరి పొలిమేరలు దాటించి...
# తరుముతా

6

- కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న రేవంత్ రెడ్డి
- కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పండే పంట క్వింటాల్ రూ.4వేలకు పైగా విక్రయిస్తున్నారని వెల్లడి
- కామారెడ్డి రైతుల వరిని క్వింటాల్ రూ.2వేల లోపు ఎందుకు కొంటున్నారన్న రేవంత్



# పేదల ప్రాణాలతో చెలగాటమాడొద్దు

- ఆరోగ్యశ్రీ బకాయిలు విడుదల చేయాలన్న లోకేష్

6



గరిష్టంగా 13,208 మెగావాట్లు

## ఏపీలో పెరిగిన...
# విద్యుత్ డిమాండ్

6

## ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో...
# కాంగ్రెస్ పాలన ముగిసింది



### కాంగ్రెస్ సొంత పార్టీ నేతలనే పట్టించుకోలేదు

**రాయపూర్ (ప్రశ్న న్యూస్) :** ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ పాలన ముగిసిందని, ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ తన స్థానాన్ని కూడా కోల్పోతారని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని ముంగేలి జిల్లాలో జరిగిన ర్యాలీలో పాల్గొని ప్రధాని మోదీ మాట్లాడుతూ 'కాంగ్రెస్ తన సొంత పార్టీ సీనియర్ నేతలనే పట్టించుకోలేదని, అలాంటిది ప్రజలను వారికిచ్చిన వాగ్దానాలను ఎలా నెరవేరుస్తుందని ప్రధాని ప్రశ్నించారు. ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పుడు కాంగ్రెస్ పాలన ముగిసిందని ఆ పార్టీ అధీష్టానానికి కూడా అర్థమైందని అన్నారు. ఢిల్లీకి చెందిన కొంతమంది జర్నలిస్టు మిత్రులు, రాజకీయ విశ్లేషకులు ప్రస్తుత ముఖ్యమంత్రి (బాఘెల్) తన సొంత స్థానమైన పటాన్ నియోజకవర్గంలోనే ఓటమి చవిచూస్తారని తనకు చెప్పినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ దౌర్భాగ్య పాలనకు ఛత్తీస్‌ఘఢ్ ప్రజలు చరమగీతం పాడనున్నారని ప్రధాని జోస్యం చెప్పారు. ఐదేళ్ల పాటు రాష్ట్ర ప్రజలను దోచుకున్న కాంగ్రెస్ పాలకులను సాగనంపే సమయం ఆసన్నమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తనను ఎంతగా ద్వేషిస్తోందంటే.. మొత్తం రాష్ట్రంలోని ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ)ను తన మీద ద్వేషంతో అవమానిస్తున్నారని ప్రధాని అన్నారు. "కాంగ్రెస్ మోడీని ద్వేషిస్తుంది. అంతేకాదు, వారు మోడీ కులాన్ని కూడా ద్వేషించడం ప్రారంభించారు. గత కొన్ని నెలలుగా, మోడీ పేరుతో మొత్తం

▸▸ మిగతా 6 లో.......



## ఘనంగా బాలల దినోత్సవం

కోయిలకొండ (ప్రశ్నాన్యూస్) అందరు అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరమని బి. రాఐమోహన్ అన్నారు. కోయిలకొండ మండల పరిదిలోని సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు బి.రాంమోహన్ మాట్లాడుతు అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులని, అందుకు సూచకంగా ప్రపంచ వ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవంలు జరుపుకుంటున్నారని, అలాగే మనదేశంలోను బాలల దినోత్సవం జరుపుకుంటన్నామని తెలిపారు. మన దేశంలో ప్రతి సంవత్సరం భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినమైన నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. నెహ్రూకు పిలల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతు బాలల దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కిషన్, జగదీష్ రెడ్డి చంద్రప్రకాష్ రెడ్డి,వెంకట్రాముడు, మంగమ్మ, సంజోష్ జీ పాల్గోన్నారు. అనంతరం పిల్లలకు చాక్లెట్స్, పెన్నులు, పెన్సిల్స్ ను బహుకరించారు.

## తార్నాక నారాయణ పాఠశాలలో




**తార్నాక(ప్రశ్న న్యూస్) :** తార్నాక నారయణ టెక్నో పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల చే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల వేషధారణలు ఎంతగానో ఆట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం బాల పరమేశ్వర్, ప్రిన్సిపల్ పర్వీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాచాకు పిల్లలన్నా, గులాబీలన్నా మహా మక్కువ అని, ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటారని విద్యార్థులకు తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ చాంప్స్ మేరీ, ఈ కిడ్జ్ విపి అస్మా, ఏఓ మహేందర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 134వ పుట్టినరోజు ఘనంగా జరుపుకున్న ప్రజాప్రతినిధులు



**ధర్పల్లి(ప్రశ్నన్యూస్) :** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల నెహ్రూ విగ్రహం వద్ద నాయకులు నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి పుట్టినరోజు పండుగను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ అక్టోబర్ నవంబర్ రెండున ఆయన పుట్టినరోజు ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టం కాబట్టి ఆయన పుట్టినరోజుని బాలల దినోత్సవం గా భారతదేశ ప్రజలందరూ జరుపుకుంటున్నారు. అందులో భాగంగా ధర్పల్లి మండల కేంద్రంలో గల నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ నెహ్రూ జయంతి సంబరంగా జరుపుకుంటున్నాం ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జగన్ కు శుభాకాంక్షలు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజు, ఎంపీపీ నల్లసారిక హనుమంతు రెడ్డి, ధర్పల్లి మండల మాజీ టిఆర్ఎస్ అధ్యక్షుడు హనుమంతు రెడ్డి, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, లలగౌడ్ శ్రీను, డైరెక్టర్ పోతరాజు, కుప్ప గంగాధర్, బాలు, నరసయ్య, ఇర్ఫాన్, మాజీ వార్డ్ మెంబర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో బిజెపి జెండా ఎగరేస్తాం


▸▸ బిజెపి ప్రచార రథాలను ప్రారంభించిన మునిరత్నం నాయుడు

**శేరిలింగంపల్లి ( ప్రశ్న న్యూస్) :** శేరిలింగంపల్లి బిజెపి అభ్యర్థి రవికుమార్ యాదవ్ ఎన్నికల సమరానికి సిద్ధమయ్యారు. తాజాగా శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గా మారబోయిన రవికుమార్ యాదవ్ పేరు ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తల సంబరాలు అంబరన్నంటాయి.ఎన్నికల్లో పోటీ చేయబోతున్న రవికుమార్ యాదవ్ తన ప్రచార రథాలను ఆ పార్టీ ఇంచార్జి మునిరత్నం నాయుడు, మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మసీద్ బండ లో ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయ దుందిభి మోగిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ఓటర్లను కలిసి అవినీతి కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజల్లో ఎండగడుతూ ప్రజల మద్దతతో శేరిలింగంపల్లి లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ పిల్లల పేరుతో రూ. 120 కోట్ల దోపిడీ

▸▸ మొదటి స్కాం బయటపెట్టిన జనసేన



**అమరావతి (ప్రశ్న న్యూస్) :** వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం విద్యాకానుక పేరుతో రూ. 120 కోట్ల దోపిడీ చేసిందని జనసేన కీలక నేత నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వంలో సాగుతున్న కుంభకోణాలు అక్రమాలపై రోజుకొకటి చొప్పున బయటపెడతామని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వారం కిందటే ప్రకటించారు. అందులో భాగంగా విద్యా శాఖలో స్కామ్ ను మంగళవారం వెల్లడించారు. ప్రభుత్వ స్కూల్స్ లో విద్యార్థులకు ఇచ్చే జగనన్న విద్యా కానుకలో రూ.120 కోట్లు దారి మళ్ళాయని ఇటీవల ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ 5 కంపెనీలపై దాడులు చేసిందన్నారు. ఢిల్లీలో తీగ లాగితే ఆంధ్ర ప్రదేశ్ లో డొంక కదిలిందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి వయా తాడేపల్లి మీదుగా రాయలసీమకు ఇవి చేరాయా అని నాదెండ్ల ప్రస్నించారు. నిధులు ఎలా దారి మళ్ళాయి అనేదానిపై ఈడీ సమగ్ర విచారణ మొదలుపెట్టిందని 5 కంపెనీలు సిండికేట్ గా మారాయి అనేది అర్థం అవుతోందన్నారు. విద్యార్థులకు నాసిరకం బూట్లు, చిరిగిపోతున్న బ్యాగులు ఇస్తున్నారని ఆరోపించారు. కమిషన్ల కోసం ప్రభుత్వ పెద్దలు లాలూచీపడ్డారు. ఇప్పటి వరకూ జగనన్న విద్యా కానుక పేరుతో రూ.2400 కోట్లు నిధులు వెచ్చించారని గుర్తు చేశారు. ఈ 5 కంపెనీలు వెనక ఎవరు ఉన్నారని నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. పేద విద్యార్థుల పేరుతో కోట్లు దోచేస్తున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నది 35 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. కానీ జగనన్న విద్యా కానుకకు పర్చేజ్ ఆర్డర్ పెట్టింది 42 లక్షలన్నారు. ఈ వ్యత్యాసంలో ఉన్న మొత్తం ఎటు పోతుందని ప్రశ్నించారు. విద్యాశాఖ శాఖ ముఖ్య కార్యదర్శి మాత్రం పెద్ద మాటలు చెబుతూ క్వాలిటీ వాల్ అని విద్యార్థులను మభ్యపెడుతున్నారు. గోడ మీద చూపించే వాటికీ విద్యార్థులకు ఇచ్చే బూట్లు, బ్యాగులకు సంబంధం ఉండటం లేదన్నారు. ఎడమ కాలుకి 3వ నెంబర్ సైజ్, కుడి కాలుకి 5వ నెంబర్ సైజ్ షూస్ ఇస్తున్నారని ఇదేం పద్దతని ప్రశ్నించారు. క్లాస్ వార్ అని చెప్పే జగన్ పేద విద్యార్థుల పేరుతో కోట్లు మళ్లిస్తున్నారు. పేద విద్యార్థులను, వారి తల్లితండ్రులను మోసం చేస్తున్నారని నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. జగనన్న విద్యా కానుకపేరుతో స్కూల్ బ్యాగు, బట్టలు, షూస్ వంటివి ఇస్తున్నారు. అయితే అవి నాణ్యత లేనివి ఇస్తున్నారని పెద్ద ఎత్తున డబ్బులు దుర్వినియోగం అవుతున్నాయని కొంత కాలంగా విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమలో ఢిల్లీలో ఈడీ జరిపిన దాడుల్లో ఏపీకి ఈ విద్యా కానుక సరఫరా చేసిన కంపెనీల వివరాలు ఉన్నట్లుగా నాదెండ్ల మనోహర్ ప్రకటించడం సంచలనంగా మారింది. రోజుకొకటి చొప్పున నాదెండ్ల మనోహర్ స్కామ్ బయటపెడతామని చెబుతున్నారు.

# విజయతీరాల వైపు హస్తం అడుగులు



▸▸ అందివచ్చిన అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటున్న కాంగ్రెస్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** మరికొద్ది రోజుల్లో జరగనున్న ఎన్నికల నేపద్యంలో ప్రచారం హోరెత్తుతోంది. వచ్చే ఎన్నికల్లో గెలుపు ఖాయమనే ధీమాతో ఉన్న కాంగ్రెస్ ఏ ఒక్క అవకాశాన్ని వదులు కోవటానికి సిద్దంగా లేదు. తెలంగాణ పైన తొలి నుంచి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ అగ్రనాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది.సానుకూల పవనాలను విజయతీరాలకు తీసుకెళ్లేందుకు స్వయంగా రంగంలోకి దిగుతోంది. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ఖరారు చేసారు. బీఆర్ఎస్ లక్ష్యంగా అసలైన రాజకీయం మొదలు కానుంది.

### గెలుపుపై గట్టి విశ్వాసం

తెలంగాణ ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కాంగ్రెస్ బడా నాయకులు తెలంగాణలో మొహరిస్తున్నారు. ఈ సారి తెలంగాణలో అధికారంలోకి రావటానికి అన్ని సమీకరణాలకు కలిసి వస్తున్నాయని కాంగ్రెస్ విశ్వసిస్తోంది. దీంతో, చివరి నిమిషంలో అధికార బీఆర్ఎస్ కు ఏ అవకాశం ఇవ్వకుండా ఉండేందుకు స్వయంగా రంగంలోకి దిగుతోంది. 1994 తరువాత తొలి సారి కాంగ్రెస్ రాష్ట్రంలోని అన్ని స్థానాల్లోను పోటీ చేస్తోంది. ఒక్క సీటును మాత్రం సీపీఐకి కేటాయించింది. సీట్ల కేటాయింపులో వ్యూహాత్మకంగా వ్యవహరించిన పార్టీ అధినాయకత్వం గెలుపు సొంతం చేసుకోవాలని గట్టి నిర్ణయంతో ఉంది. అందులో భాగంగా ఈ నెల 17 నుంచి జాతీయస్థాయి నాయకులు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సైతం ప్రచారం చేయించాలని ప్రణాళికలు సిద్ధం చేసింది

### అగ్రనేతల రాక

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు పలువురు ఏఐసిసి అగ్రనేతలు ఈ నెల 17వ తేదీన రాష్ట్రానికి రానున్నారు. అదే రోజున పాలకుర్తి, వరంగల్, భువనగిరిలో రాహుల్ సభలు ఉంటాయి. ఈ రెండు రోజుల్లో ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే పర్యటనలు కూడా ఖరారు అయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఈనెల 20వ తేదీ తరువాత వారం రోజుల పాటు ఢిల్లీ నుంచి అగ్రనేతలు ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. ఆరు రోజులు తెలంగాణలోనే రాహుల్ మకాం వేసేలా నిర్ణయించారు. 17 తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విస్తృత పర్యటన ఉండనుంది. ఒకే రోజు తెలంగాణలో రాహుల్, ప్రియాంక, ఖర్గే సమావేశాలు ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రతి నియోజక వర్గంలో వీఐపీ పర్యటనలు ఉండేలా కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. ప్రతీ నియోజకవర్గం లోను పార్టీ నుంచి ఒక ముఖ్యనేత ప్రచారం చేసేలా ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి.

### టార్గెట్ కేసీఆర్

ఈ నెల 28వ తేదీన ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఈ లోగా పార్టీ ముఖ్య నేతలు సాధ్యమైనన్ని ప్రచార సభల్లో పాల్గోనేలా నియోజక వర్గాలను ఎంపిక చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం కోసం తెలంగాణకి రెండు హెలికాప్టర్లను సిద్దం చేస్తున్నారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి రోజుకు మూడు సభల చొప్పున హాజరవుతున్నారు. ఢిల్లీ నుంచి ఏఐసీసీ ప్రతినిధుల టీం తెలంగాణలో ఎన్నికల ప్రచారం, ప్రత్యర్థి పార్టీల తీరు తెన్నులను ఎప్పటికప్పుడు గమనిస్తు ఢిల్లీకి నివేదికలు ఇస్తున్నారు. ఇక, హైదరాబాద్ లేదా వరంగల్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి సోనియాను ఆహ్వానించాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆరు గ్యారంటీ పథకాలతో పాటుగా కొత్తగా విడుదల చేసే మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లటం, కేసీఆర్ వైఫల్యాలను ఎండగడుతు కాంగ్రెస్ ను గెలిపించుకునేల అగ్రనేతల ప్రచారం కొనసాగనుంది. దీంతో, వీరి ఎంట్రీతో ప్రచారం నెక్స్ట్ లెవల్ కు వెళ్లే అవకాశం కనిపిస్తోంది.



## కేహెచ్ఆర్, కేఎస్ఆర్‌ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిల సమక్షంలో నిజాంపేట్ 14వ డివిజన్ వెంకట్రాయ నగర్‌కు చెందిన టిడిపి సభ్యులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మామిళ్ళపల్లి శ్రీనివా సులు, శ్రీకాంత్, రాములు, రాజు, పరమేష్, రామానాయుడు, రవి నాయక్, రామారావు, సుబ్బారావు, ముళ్ళ పూడి శ్రీకాంత్, ఏ. శ్రీకాంత్, గణేష్, చిరంజీవి, ధామ శ్రీనివాస్, శ్రీహరి, శశి భూషణ్, లక్ష్మీనారాయణ, కృష్ణంరాజు, సత్యనారాయణ, ప్రవీణ్, రాజగోపాల్, కృష్ణార్జున్ పలువురు కాలనీవాసులు ఉన్నారు. ఈ సంద ర్భంగా వారందరికీ కుత్బుల్లాపూర్ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. 14వ డివిజన్లో ఉన్న ప్రతి ఒక్కరూ చేయి గుర్తుకే ఓటు వేస్తామని, ప్రతి ఒక్క టిడిపి అభిమానులు, కార్యకర్తలు, చంద్రబాబు నాయుడు అభిమానులు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని చెప్పారు. జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్ అనే నినాదాలతో జోరుగా ప్రచారంలో పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ మరింత కఠినంగా ఈసీ

▸▸ వాటిపైనా ఫోకస్, 10 స్పెషల్ టీమ్‌లు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** తెలంగాణలో ఎన్నికలు ఇంకొద్ది రోజులే ఉన్నందున ముఖ్యమైన తాయిలాల్లో ఒకటైన మద్యం పంపకాలపై ఎన్నికల సంఘం ఫోకస్ చేసింది. తాజాగా ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రకారం తెలంగాణలోని 18 మద్యం డిస్టిలరీలపై నిఘా పెట్టినట్లుగా ఎక్సైజ్ శాఖ జాయింట్ కమిషనర్ సురేశ్ తెలిపారు. ఇందుకోసం మొత్తం 10 టీమ్‌లను ఏర్పాటు చేసి.. ఒక్కో టీమ్ కి ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను ఇన్‌ఛార్జిగా నియమించినట్లు సురేశ్ తెలిపారు. రాష్ట్రంలోని 18 డిస్టిలరీలను అధికారుల టీమ్స్ ఆకస్మికంగా తనిఖీ చేశాయని, లిక్కర్ ఉత్పత్తి, సప్లై, సంబంధింత రిజిస్టర్లను పరిశీలించినట్లు చెప్పారు. రికార్డులన్నీ సక్రమంగాగానే ఉన్నాయని, అధికారుల పరిశీలనలో తేలిందని సురేశ్ వెల్లడించారు. మద్యం డిస్టిలరీల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని ఎక్సైజ్ శాఖ హెడ్ ఆఫీస్ కు కనెక్ట్ చేసినట్లుగా ఆయన వెల్లడించారు. నిరంతరం సీసీటీవీ కెమెరాలను పరిశీలించడం సహా.. మద్యం అక్రమ రవాణా జరగకుండా నిఘా పెట్టినట్లుగా జాయింట్ కమిషనర్ సురేశ్ వెల్లడించారు.

### ఇప్పటిదాకా భారీ నగదు సీజ్

మరోవైపు, ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా ఇప్పటి వరకు రూ.53,18,37,638 విలువ గల నగదు సీజ్ చేసినట్లుగా అధికారులు తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లో భాగంగా ఎఫ్.ఎస్.టి, పోలీస్, ఎక్సైజ్, ఎస్.ఎస్.టి అధికారులు ఏర్పాటు చేసిన 18 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ల వద్ద ఈ మొత్తం విలువ గల నగదు, బంగారం తదితర సామాగ్రిని సీజ్ చేశారు. ఇందులో రూ.21,82,79,365 నగదు ఉండగా ఇతర విలువైన వస్తువులు 31,35,58,273 విలువగలవి ఉన్నాయి. ఇందులో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ల ద్వారా రూ.3,57,32,450 నగదు, ఇతర సామాగ్రిని సీజ్ చేశారు. ఎస్.ఎస్.టీ టీమ్ ల ద్వారా రూ.14,52,000 నగదు, ఇతర సామాగ్రిని సీజ్ చేశారు. పోలీస్ అధికారుల ద్వారా రూ.49,46,53,188 విలువైన నగదు, ఇతర సామాగ్రిని సీజ్ చేశారు. పోలీస్, ఎక్సైజ్ శాఖ లు సంయుక్తంగా రూ.3,56,34,955 విలువ గల 64,964 లీటర్ల లిక్కర్ ను సీజ్ 711 కేసులు బుక్ చేసి 502 మందిని అరెస్ట్ చేశారు. 23,28,16,464 రూపాయల విలువ గల 447 కేజీల మెటల్స్ బంగారం, సిల్వర్ ఇతర వస్తువులను సీజ్ చేశారు. ఎన్.డి.పి.ఎస్ కింద 3,29,92,521 రూపాయల విలువ గల 1262 కిలోల గంజాయి, డ్రగ్స్ ను సీజ్ చేశారు. ఉచితాల కింద 55,24,754 రూపాయల విలువ గల జాఫ్రాన్ -15, ల్యాప్ టాప్ లు -14, పి.డి.ఎస్ రైస్ 428.520, శారీస్, కుర్తాలు -1878, సెల్ ఫోన్లు- 380, మిక్సర్, గ్రైండర్, 72 గ్యాస్ స్టవ్ లను సీజ్ చేశారు. పోలీస్ శాఖ ద్వారా రూ.19,89,847 విలువైన 13,611 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేసి 319 కేసులను బుక్ చేసి 277 మందిని అరెస్ట్ చేశారు. ఎంసీసీ ఉల్లంఘన కింద 69 కేసులను బుక్ చేసి 10 ఎఫ్.ఐ.ఆర్ లు, 241 పోలీస్ ప్రొహిబీషన్ కేసులను నమోదు చేశారు. ఎక్సైజ్ శాఖ ద్వారా రూ.3,36,62,808 విలువ గల 51,433 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేశారు. రూ.56,30,509 విలువైన 231 కేజీల గంజాయిని సీజ్ చేసి 389 ప్రొహిబీషన్ కేసులు నమోదు చేసి 219 మందిని అరెస్ట్ చేశారు.

# కారు గుర్తుకే ఓటేద్దాం.. బీఆర్ఎస్ పార్టీనే గెలిపిద్దాం





- ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికిన మహిళలు
- అడుగడుగునా జన నీరాజనం పూల వర్షం
- మంచి పనులెన్నో చేసాం ఆశీర్వదించండి
- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం బిఆర్ఎస్ శ్రేణులు

**శేరిలింగంపల్లి ( ప్రశ్న న్యూస్) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకాపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు,ముక్తకంఠంతో మద్దతు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గచ్చిబౌలిలోని రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి డివిజన్ కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్ సాయి బాబా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరేకాపూడి గాంధీతో కలిసి గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి, గోపనపల్లి వీకర్ సెక్షన్,కాలనీలలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, కేటీఆర్ ల సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదిన్నరరేళ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు చెప్పారు. అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని,ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగాఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం తధ్యమని సుస్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ప్రతిపక్షాల ఊహ కందని విధంగా మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆర్ పేదలు,రైతులు, మహిళల పక్షపాతి అని,ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని,సంక్షేమం, అభివృద్ధి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదన్నారు.కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు,రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమన్నారు.ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3 వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయమన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా,తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం,ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేసారు.దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ రంగంలో అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో సీఎం కేసిఆర్ దూర దృష్టితో మంత్రి కేటీఆర్ ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినదని తెలిపారు.ఎస్ఆర్డిపి లో భాగంగా 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయ్యాయని, మరొకటి పురోగతిలో ఉందని వెల్లడించారు.ప్రత్యమ్నాయ రోడ్లు,ఫ్లై ఓవర్లు, అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనలతో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేశామన్నారు.అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి,మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెక్‌పోస్టుల వద్దా పోలీసుల నిఘా





జగిత్యాల(ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా వాహన తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. కథలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన కలికోట డిస్ట్రిక్ట్ బార్డర్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పి గారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ,ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఎన్నికల నియమావళి అమల్లోకి ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ జరుగుతుందని, ఎవరూ ఓటర్లను ప్రలోభపెట్టే ఏలాంటి చర్యల కు దిగవద్దని, పట్టుబడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు. సరైన ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తం లో డబ్బులను తీసుకెళ్తే సీజ్ చేస్తామన్నారు. చెక్ పోస్ట్ సిబ్బంది వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని, అప్రమత్త%శీ%గా వ్యవహరించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు, సిబ్బందికి ఎస్పి సూచించారు.

## కథలాపూర్ పోలీస్ స్టేషన్ తనకి చేసిన ఎస్పి

స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్ హెచ్ వో, లాక్ అప్ రూమ్ ను 5 ఎస్ అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేసారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్ల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలని, వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రవీంద్ర రెడ్డి, సి.ఐ ప్రవీణ్ కుమార్ , ఎస్.ఐ కిరణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రోజురోజుకు పెరుగుతున్న గులాబీ దళం : మంథని బి ఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు



**మంథని (ప్రశ్న న్యూస్ ) :** మంథని నియోజక వర్గం కమాన్ పూర్ యువకులు పెద్దఎత్తున 100 మంది భీఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది పుట్ట మధు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్న నేతలుమంథని గడ్డపై గులాబీ జెండా ఎగురడం ఖాయమని అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో కారు జోరు రోజు రోజుకు పెరిగి వార్ వన్ సైడ్‌లా కన్పిస్తోంది. మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి నిత్యం బారీగా చేరికలు జరుగుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిదులు గులాబీగూటికి చేరుతున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖామయని సర్వేలన్నీ చెప్తున్న క్రమంలో చేరికల పర్వం జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అభ్యర్థత్వాన్ని బలపరుస్తూ ఆయన గెలుపే లక్ష్యంగా వందల సంఖ్యలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు గులాబీ దళంలో చేరుతున్నారు. మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలతో పాటు తూర్పు మండలాల్లో కారు దూసుకెళ్తుంటే హస్తం బేజారవుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. గత నెల రోజుల క్రితం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ప్రజాఆశీర్వాద పాదయాత్ర విశేషస్పందన ఇవ్వగా ఈ నెల 07న మంథనిలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ రాజకీయ సమీకరణాలను తారుమారు చేసింది. ముఖ్యమంత్రి చేసిన ఆసక్తికర మాటలు బహుజనుల్లో ఆలోచింప జేసింది. ఈ క్రమంలో బహుజనవర్గాలకు చెందిన ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా కమాన్ పూర్ కు చెందిన యువకులు పెద్ద ఎత్తున 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తొమ్మిదేండ్లుగా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు మంథనిలో ఎమ్మెల్యేగా జెడ్పీ చైర్మన్‌గా పుట్ట మధూకర్ చేసిన అభివృద్ధి, సేవలను గుర్తించి బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని వారు ఈ సందర్బంగా ప్రకటించారు.



## కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

- మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**మంథని( ప్రశ్న న్యూస్ ) :** మంథని నియోజకవర్గం ముత్తారం మండలంకు చెందిన ఏఎంసి డైరెక్టర్ లింగారావు, మాజీ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుట్ల రవి, ఆర్ఎంపీ డాక్టర్ శంకర్ ముత్తారం మాజీ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సంజీవరెడ్డి గార్లు బి ఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరినారు సోనియా గాంధీ చేపట్టిన 6 గ్యారంటీ పథకాలకు మేము ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాము వారిని కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారి వెంట ఎంపీపీలు జెడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

- జెడ్పిఎస్ఎస్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య



**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) :** నవంబర్ 14 బాలల దినోత్సవం మన మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా జూలూరుపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బాలలు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ నవంబర్ 14 పండిట్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, చాచా నెహ్రూ గారికి చిన్నపిల్లలు అంటే చాలా అభిమానమని, ఎంత పని ఒత్తిడిలో ఉన్నా నెహ్రూ చిన్నపిల్లలను చూస్తే చాలా సంతోషించే వారిని, వారితో సంభాషించే వారిని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యత నిర్వహించాలని నేటి పిల్లలే రేపటి సమ సమాజ నిర్మాతలని, వారిని అన్ని విధాలా ప్రోత్సహించి మంచి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ గాంధీ



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) :** దీపావళి పండుగను పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సదర్ పండుగ ఉత్సవాల్లో భాగంగా నగరంలోని యాదవ సోదరుల సంస్కృతి సాంప్రదాయాలు దున్నపోతుల విన్యాసాలు ప్రత్యేకంగా ఆకర్షిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్ బీఆర్ఆస్ పార్టీ నాయకులు రాజు యాదవ్, సహదేవ్, ప్రసాద్ , చింతకింది రవీందర్ ,మల్లేష్ యాదవ్, మల్లేష్ ,శ్రవణ్ యాదవ్ ,రాజు యాదవ్ ,సాయి ,సుబ్బు తదితరులు పాల్గొన్నారు.


## అమ్మా ఆశీస్సులే కోటి సంపదలు

- మాతా ను దర్శించుకున్న అయ్యప్ప స్వాములు
- వైభవంగా రేణుకా మాతా అభిషేకం

**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కొల్చారం రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులే కోటి సంపదలతో సమానమని వెంకగోని శ్రీ వర్షిణి సాయి కుమార్ గౌడ్, కృష్ణవేణి కృష్ణ గౌడ్ ( మెదక్ ) దంపతులు అన్నారు. అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనుస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ద్వితీయ వార్షికోత్సవము అనంతరం 50 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శ్రీ వర్షిణి సాయికుమార్ గౌడ్, కృష్ణవేణి కృష్ణ గౌడ్ తిమ్మాపురం( మెదక్) దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరిక ల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నదాన వితరణలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గణేష్ రెడ్డి, ఏపిఓ మహి పాల్ రెడ్డి, ఎంపీటీసీ అరుణ కృష్ణగౌడ్ , సొసైటీ చైర్మన్ నాగురిమనోహర్, రామకృష్ణ గౌడ్, రామాగౌడు,దుర్గ ప్రసాద్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్ ,పాపగౌడ్ ,శ్రీనివాస్ గౌడ్ ,సత్యనారాయణగౌడ్,అయ్యప్ప స్వాములు ,సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# అభివృద్ధి అంటే ఆ ముగ్గురు సీఎంలే




## చంద్రబాబుపైనా కేటీఆర్ ప్రశంసలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేళ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వ్యూహాత్మకంగా మాట్లాడుతున్నారు. ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో విపరీతంగా తీరిక లేకుండా ఉన్న కేటీఆర్ మంగళవారం (నవంబర్ 14) హైదరాబాద్ తాజ్ డెక్కన్ లో జరిగిన తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత 25 ఏళ్లు వెనక్కి వెళ్లి చూస్తే ముగ్గురు ముఖ్యమంత్రులే గుర్తుకు వస్తారని మాట్లాడారు. వారు చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్ అని అన్నారు. గత పాతికేళ్లలో వీరే ప్రధానంగా సుదీర్ఘ కాలం సీఎంలుగా ఉండి రాష్ట్రం మీద, హైదరాబాద్ నగరంపైనా తమదైన ముద్ర వేశారని గుర్తు చేశారు. వీరిలో చంద్రబాబు ప్రొ బిజినెస్, ప్రొ ఐటీ, ప్రొ అర్బన్ మోడల్ గా ఉండేదని అన్నారు. రాజశేఖర్ రెడ్డి హాయాంలో ప్రొ రూరల్, ప్రొ అగ్రికల్చర్, ప్రొ పూర్ (పేదల పక్షపాతి) అని చెప్పారు. కేసీఆర్ విషయంలో రెండూ కలిపిన మోడల్ అని చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో స్థిరత్వం అనేది ముఖ్యమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఆరు నెలలకోసారి పెద్ద మారితే అక్కడ స్థిరత్వం ఉండబోదని అన్నారు. వేగంగా మెరుగైన నిర్ణయాలు తీసుకొనే పటిమ ఉన్న వ్యక్తి లీడర్ గా ఉంటే మంచి ఫలితాలు సాధిస్తామని చెప్పారు. ఈ తొమ్మిదిన్నర ఏళ్లలో రెండేళ్లు కొవిడ్‌కే పోయిందని, నికరంగా తాము పని చేసింది ఆరున్నర సంవత్సరాలే అని అన్నారు. అంతకుముందు 65 ఏళ్లు అధికారంలో ఉన్న వారు ఏం చేశారో, ఈ ఆరున్నర ఏళ్లలో తాము ఏం చేశామనేది కళ్లెదుటే కనబడుతోందని అన్నారు.

### డిసెంబరు నుంచి సింగిల్ విండో

పెట్టుబడిదారుల కోసం డిసెంబర్ 3 తర్వాత నుంచి సింగిల్ విండో పథకాన్ని అమలు చేస్తామని కేటీఆర్ చెప్పారు. చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉన్నా అన్ని సవరిస్తామని వెల్లడించారు. ఇప్పటివరకు తెలంగాణలో చూసింది ట్రైలర్ మాత్రమే అని.. అసలు సినిమా ఇంకా ఉందని వెల్లడించారు. మొదటి రెండు టర్మ్‌ల్లో ఇరిగేషన్ ప్రాజెక్టులపై దృష్టిసారించామని, తెలంగాణను సస్యశ్యామలం చేసుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్ కొరతను అధిగమించామని తెలిపారు. హైదరాబాద్‌కు ఇంకా సోషల్ ఇన్‌ఫ్రా యాడ్ చేయాల్సి ఉందని స్పష్టం చేశారు.

### నిలోఫర్ కేఫ్ లో కేటీఆర్ సందడి

అధికారిక కార్యక్రమాలతో పాటు ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీ గా ఉంటున్న మంత్రి కే.తారక రామారావు బంజారాహిల్స్ నీలోఫర్ కేఫ్ లో సందడి చేశారు. ఒక మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చే సందర్భంగా నీలోఫర్ కేఫ్ కు వచ్చిన మంత్రి కేటీఆర్ అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడారు. నీలోఫర్ కేఫ్ లో చాయ్ తాగుతున్న పలు కుటుంబాలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రి కేటీఆర్ పైన ముఖ్యంగా హైదరాబాద్ అభివృద్ధి పైన ప్రశంసలు కురిపించారు. హైదరాబాద్ లో ఉన్న శాంతి భద్రతలు, అభివృద్ధి అద్భుతంగా ఉన్నాయని అన్నారు. బెంగళూరులో పని చేస్తున్న యువకుడి కుటుంబంతో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. బెంగళూరు నుంచి తన కుటుంబంతో గడిపేందుకు వచ్చిన ప్రతిసారి హైదరాబాద్ నగరం వినూత్నంగా కనిపిస్తుందని ముఖ్యంగా గత పది సంవత్సరాలలో హైదరాబాద్ అద్భుతంగా మార్పు చెందిందని ఆయన తెలిపారు. దశాబ్దాల క్రితం వారణాసి నుంచి వచ్చి హైదరాబాదులో స్థిరపడిన మాకు హైదరాబాద్ గత పది సంవత్సరాల్లో మారిన తీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం కులాలు మతాలు ప్రాంతాలకు అతీతంగా అందరూ కలిసి జీవించే వాతావరణన్ని కలిగి ఉందన్నారు. ఆ తర్వాత పలువురు మహిళలతో మంత్రి కేటీఆర్ సంభాషించారు. తన కొడుకుకి కేటీఆర్ అంటే ప్రత్యేక అభిమానమని ఒక మహిళ తెలిపారు. మహిళలతో సంభాషిస్తున్న సందర్భంగా మంత్రి కేటీఆర్ వారి కుటుంబ నేపథ్యం ప్రభుత్వ పనితీరు పట్ల వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మైనారిటీ కుటుంబంతో ముచ్చటించిన కేటీఆర్... వారి నుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ నగరం అద్భుతంగా ఉన్నదని ముఖ్యంగా మత ఘర్షణలు లేకుండా అందరికీ అన్ని అవకాశాలు అందిస్తున్న తీరుబట్ల మైనార్టీ కుటుంబం ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేసింది. మంత్రి కేటీఆర్ ఒక సాధారణ వ్యక్తిలాగా చాయ్ తాగుతూ పలువురుతో సంభాషించడం చాలామందిని ఆకట్టుకుంది. కేటీఆర్ తో పలువురు సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపించారు.



సొంత మండలాన్ని అభివృద్ధి చేయలేనోల్లు..

# రూరల్‌లో ఏమి అభివృద్ధి చేస్తారు

## దినేష్ కులాచారి

**సిరికొండ(ప్రశ్నన్యూస్) :** నిజాంబాద్ జిల్లా సిరికొండ మండలం లోని అన్ని గ్రామాలను చుట్టేసిన నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి దినేష్ కులచారి నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి న్యవనంది రావుట్ల, మైలారం, సిరికొండ ఇలా అన్ని గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేస్తూ తాము చేపట్టబోయే పథకాల గురించి వివరిస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో దినేష్ కులాచారి మాట్లాడుతూ బాజిరెడ్డి గోవర్ధన్ సొంత మండలంలో కూడా ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయలేదు ఇక్కడ రావుట్ల నుండి వెళ్తున్న మార్గంలో ఎరువుల సంచు లతో వస్తున్న లారీ దిగబడిపోయింది నువ్వు చేస్తున్న అభివృద్ధి ఏముంది రెండుసార్లు వాగుపారి రోడ్డు కొట్టుకుపోయింది ఇంకా వివరించాలంటే చాలా ఉన్నాయి ఇలా చేస్తున్నారు. మరి 100 ఎకరాల ఎక్కడి నుంచి వచ్చాయి మామూలు కుటుంబంలో ఉండి హైదరాబాదులో ప్లాట్లు ఫామ్ హౌస్ లు వందల ఎకరాల భూములు ఎక్కడి నుంచి వచ్చాయి. మన ఊర్లో రోడ్డు సరిగ్గా లేదు ఆయన పామోస్ కొరకు రోడ్డు వేసుకున్నాడు. ఇది ఎంతవరకు కరెక్ట్ ఇలాంటి నాయకులను ఓట్లేసి గెలిపిస్తే మన బతుకు లు రోడ్డు పాలు అవుతాయని బిజెపి నిజాంబాద్ రూరల్ అభ్యర్థి దినేష్ కుల చారి అన్నారు.



# ధర్పల్లి మండల శాలివాహనుల ఆత్మీయ సమ్మేళనం

**ధర్పల్లి(ప్రశ్నన్యూస్) :** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో నాగరికత పెరిగిన సందర్భంలో కుమ్మరి పాత్రలు అంటే కుండలు పాత పద్ధతిలో తయారు చేసేవాళ్లం ఇప్పుడు దినదినాభివృద్ధి చెంది పాత వస్తువులకు బాయ్ బాయ్ చదువులంటూ ఉద్యోగులంటూ పడి ఈ పాతరకమైన యంత్రాలు మూలకు పడి ముగిపోయాయి అయితే కుమ్మర్లుకు కుండలు తయారు చేసే యంత్రాలు ఇవ్వాలి కులవృత్తులను కాపాడాలని కోరుతున్నాం. ఈ రకంగా ప్రతి ఒక్కరి కులాలను కాపాడిన వారు అవుతారు కుమ్మరి కులస్తులను కూడా కాపాడాలనీ కుమ్మరి బందు ఇవ్వాలని కుమ్మరి సంఘం వారు కోరుతున్నారు. ఇలా అన్ని కులాలపై ప్రేమ ఉంది మా కుమ్మరులకులం మీద ఎందుకు లేదు శాలివాహనుల కులం అభివృద్ధి చేసేలాగా పాటుపడతారని ఆశిస్తున్నాను ఇదే రోజు నూతనంగా శాలివాహన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా గంగాధర్, సాయన్న, ప్రధాన కార్యదర్శిగా ఎర్రన్న, హొన్నాజిపేట్, కోశాధికారిగా బంగారు రంజిత్, ధర్పల్లి కార్యవర్గ సభ్యులు మహిపాల్ రామడుగు, నవీన్ దమనపేట్ రాజన్న రేకులపల్లి, సలహాదారులు ప్రశాంత్, చిన్న గంగరాజం ధర్పల్లి, మల్లయ్యయొల్ల లక్ష్మణ్, ధర్పల్లి, లింగన్న దుబ్బక, లింగన్న, బాలయ్య రామడుగు, నారాయణ రామడుగు, నరేష్ దమనపేట్ ఎన్నుకున్నాము వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నాం. ఇకనుంచి అందరం మండలం మొత్తం అందరం ఒకటిగా ఉండి మన సమస్యలపై పోరాడుదాం అని అధ్యక్షుడు రాజేశ్వర్ తెలిపారు.





# కేసీఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని ఓటర్లను అభ్యర్థించిన బండారి లక్ష్మారెడ్డి

కాప్రా(ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి ఏ.ఎస్.రావు నగర్ డివిజన్, నార్త్ కమలానగర్, ఏపీఎస్ క్వార్టర్స్, భవాని నగర్ కాలనీలలో మీదుగా బిఆర్ఎస్ సైన్యంతో ఇంటింటికి తిరుగుతూ భారీగా ప్రచారం చేస్తున్న బండారి లక్ష్మారెడ్డికి డివిజన్ ప్రజలు శాలువాలతో సత్కరిస్తూ మహిళలు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలని, ప్రవేశపెట్టిన మేనిఫెస్టో మరియు మహిళా సాధికారత గురించి ప్రజలకు స్పష్టంగా వివరిస్తూ, కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు చెప్పే అమలు కానీ హామీలను నమ్మి మోసపోయి గోసపడద్దంటూ, తెలంగాణకు కెసిఆర్ శ్రీరామరక్ష అంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే, కెసిఆర్ గారు మూడవసారి ముఖ్యమంత్రిగా కావాలని, అందుకు ప్రతీఒక్కరు ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# భారసా,బీజేపీ దొందూ దొందే బండి రమేష్ విమర్శ..

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) బిజెపి, బిఆరెఎస్ ఓట్ల దొంగల ముఠాలుగా మారాయని కూకట్ పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ విమర్శించారు. బిజెపికి ఓటు వేస్తే బీఆర్ఎస్ కు ఓటు వేసినట్లే అని ఆయన జోస్యం చెప్పారు.బండి రమేష్ వెనుకబడిన కులాల పోరాట సమితి మద్దతు తెలిపింది. కూకట్ పల్లి లో హస్తాన్ని గెలిపించేందుకు తామంతా కట్టుబడి ఉంటామని ఆళ్ల రామకృష్ణ స్పష్టం చేశారు.సీఎం కేసీఆర్ అబద్దాల కోరని , డబ్బు మనిషి అని ఆయన అవసరాలకు ప్రాదాన్యత ఇస్తాడని, డబ్బులు ఆశపెట్టి ఓట్లను దండుకునే తత్వం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య యని ఆయన ఈ సందర్భంగా ఆరోపించారు. మరోవైపు మద్యం తాగండి ప్రభుత్వాన్ని నడిపించండి అనే నినాదం కేసీఆర్కు సరిగ్గా సరిపోతుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని మద్యం తెలంగాణగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. నియోజకవర్గంలోని పలు డివిజన్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ టార్గెట్ చేసిన ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పదేళ్లలో తిన్నదంత కక్కిస్తామని మరోసారి పేర్కొన్నారు. డిసెంబర్ మూడవ తేదీ తరువాత కెసిఆర్ తట్టా బుట్టా సర్ధుకుని ప్రగతిభవం నుండి బయటికి వెళ్లే సమయం ఆసన్నమైందని వెల్లడించారు. ఉద్యమ కారులను పక్కనపెట్టి , పైరవీ కారులకు పెద్ద పీఠం వేసిందని బండి రమేష్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రలోభాలకు ఆశపడకుండా వారు పంచే డబ్బు,మద్యంకు ప్రజలు బానిస కావద్దని సూచించారు.అభ్యర్థి రమేష్ స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వెంకట్రావు నగర్ శేషాద్రి నగర్ ప్రకాష్ నగర్ సాయిబాబా కాలనీలో ప్రచారంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం సీనియర్ నాయకులు గొట్టేముక్కల వెంకటేశ్వరరావు, బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, రామకృష్ణ,రాజ్ పుత్, దుర్గాదేవి స్థానిక కార్యకర్తలు పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో మితిమీరుతున్న... ఎన్నికల ఖర్చు !

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** తెలంగాణ ఎన్నికల్లో ధన ప్రవాహం భారీ స్థాయిలో ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. త్వరలో జరగబోయే ఎన్నికల కోసం ప్రధాన రాజకీయ పార్టీలు సుమారు10 వేల కోట్ల వరకు ఖర్చు చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రచారం కోసం ర్యాలీలు, సభల, సమావేశాలు, కార్యకర్తల కోసం పెట్టే ఖర్చు అంతా ఇంతా కాదు. ఇవి కాకుండా ఓటర్లను ప్రభావితం చేసేందుకు పెట్టే ఖర్చు పెద్ద ఎత్తులో ఉంటుంది. ఎన్నికల ప్రచారం ముగిసిన తరువాత ఒక్కో ఓటరు కోసం అక్కడ పోటీ స్థాయిని బట్టి మటన్, మందు, చికెన్, నగదు పంపిణీ చేసేందుకు ప్రధాన పార్టీలు ప్లానింగ్ చేస్తున్నాయి. అలాగే ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ భారీ ఖర్చుతో బహిరంగ సభలు నిర్వహిస్తున్నాయి. ఇలా ఒక్కో సభకు సగటున రూ.3.5 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలుస్తోంది. ఈ సభలకు జనాలను తరలించడం, వారికోసం వాహనాలు ఏర్పాటు చేయడం, సభకు వచ్చిన ఒక్కో మనిషికి రూ.500 వరకు ఇస్తున్నారు. ఒక ప్రధాన పార్టీ అయితే సుమారు 50 పబ్లిక్ మీటింగ్స్ నిర్వహించింది. ఈ సభల కోసం పార్టీ ఫండ్ నుంచి దాదాపు రూ.150 కోట్ల వరకు ఖర్చు అయిందని అంచనా. ఆ పార్టీ అయితే ప్రధాన కార్యకర్తలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు పంపిణీ చేసి ఆయా నియోజకవర్గాల్లో పండుగలకు ప్రజల కోసం మటన్, చికెన్‌లతో విందు



ఏర్పాటు చేస్తోందట. రెండేళ్ల క్రితం హుజూరాబద్ ఉప ఎన్నికలు జరిగినప్పుడు ఒక్కో ఓటుకు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ఇచ్చారని సమాచారం. ఇప్పుడు కూడా పోటీ స్థాయిని బట్టి ఒక్కో నియోజకవర్గంలో 1000, 2,000, 4000 వరకు పంపిణీ చేయబోతున్నట్లు వార్తలందుతున్నాయి. ఈ ఎన్నికల ఖర్చు చూస్తే దేశంలోనే ఇప్పటివరకు జరిగిన రాష్ట్ర ఎన్నికలలో తెలంగాణ ఎన్నికల ఖర్చు ఒక రికార్డ్ అవుతుంది.

### ఎన్నికల కమీషన్ నిఘా

ఇంత భారీ స్థాయిలో డబ్బు పంపిణీ జరుగుతోందని తెలియడంతో ఎన్నికల సంఘం అధికారులు కూడా సన్నధమయ్యారు. బ్యాంకులను సంప్రదించి నగదు నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వ్యక్తిగత అకౌంట్లపై నిత్యం నిఘా వేసి, ఎక్కువ మొత్తంలో బ్యాంకు నుంచి నగదు విత్ డ్రా చేసినట్లు తెలిస్తే ఆ ఖాతాదారులను అప్పుడే పిలిచి విచారణ చేస్తున్నారు. కానీ ఎన్ని చర్యలు చేపట్టి ఏం లాభం చాలా గ్రామాలకు అప్పుడే భారీ మొత్తంలో నగదు చేరిందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఓ ప్రధాన పార్టీ అయితే ఎన్నికల షెడ్యూలుకు ముందే నమ్మకస్తులైన కార్యకర్తలకు పెద్ద మొత్తంలో డబ్బు చేరవేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. అందులో నుంచి ఏ నాయకుడికి ఎంత అప్పగించాలి, ఎలా ఓటర్లకు పంపిణీ చేయాలనే అంశాలపై కూడా పక్కా ప్లానింగ్ ఉందట. ప్రధాన పార్టీ ముందు జాగ్రత్తగా తన అభ్యర్థులకు ఎలాంటి ఆర్థికంగా సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసుకుందట. 119 నియోజక వర్గాలలో దాదాపు రూ.5 వేల కోట్ల నగదును అభ్యర్థుల చేతికి అందుతుందని చర్చ జరుగుతోంది. సగటున ఒక్కో నియోజక వర్గంపై రూ. 50 కోట్లు ఖర్చు చేసేందుకు పథకం వేసినట్లు సమాచారం. ఒకవేళ ఎక్కడైనా గట్టి పోటీ ఉంటే అదనంగా మరో రూ.20 కోట్లను ఖర్చు చేయాలని ప్రధాన పార్టీ అభ్యర్థులు భావిస్తున్నట్లు సమాచారం.

# కేసీఆర్‌ను ఊరి పొలిమేరలు దాటించి తరుముతా



**కామారెడ్డి (ప్రశ్న న్యూస్) :**
కామారెడ్డి ప్రజలకు అండగా ఉండేందుకే ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నట్లు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని రెడ్డిపేటలో నిర్వహించిన విజయభేరి యాత్రలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి నుంచి ఎందుకు పోటీ చేస్తున్నావని చాలా మంది అడిగారని, అప్పుడు సమాధానం చెప్పలేదని, ఇప్పుడు చెబుతా అన్నారు. బీఆర్ఎస్ దోపిడీ నుంచి ప్రజలకు కాపాడేందుకు కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నట్లు చెప్పారు. కేసీఆర్‌ను ఊరి పొలిమేర వరకు తరుముతానని అన్నారు.ప్రజల భూములు కాపాడే బాధ్యత తనదేనని రేవంత్ రెడ్డి చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగాలు రాక తెలంగాణ యువత పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్నారని అన్నారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత ఆశపడిందని, కానీ, యువత ఆశలపై కేసీఆర్ నీళ్లు చల్లారని ఆయన మండిపడ్డారు. పదేళ్లలో ప్రభుత్వ ఉద్యోగాల ఊసే లేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగా ఉద్యోగాలు రాక యువత ఆత్మహత్యలు చేసుకుంటురని అన్నారు. ఇంత మంది నిరుద్యోగులు బలవన్మరణానికి పాల్పడితే కేసీఆర్, ఎమ్మెల్యేలు ఏనాడైనా ఒక్క కుటుంబాన్ని పరామర్శించారా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను గెలిపించాలని యువతను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనది అన్నారు. కామారెడ్డి చుట్టూ మాస్టర్ ప్లాన్ పేరుతో భూములు గుంజుకునే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. దానిని వ్యతిరేకిస్తూ రైతులు ధర్నాలు చేస్తే పోలీసుల బూటు కాలితో తన్నించారని విమర్శించారు. పండించిన పంట కోనే వారు లేక రైతులు ఆత్మహత్య చేసుకుంటే పట్టించుకున్న నాథుడే లేడని మండిపడ్డారు. భూమి లేని పేదలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఇస్తామన్నారు. ప్రజలకు రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామన్నారు. షబ్బీర్ అలీ ఉన్నప్పుడు ఆ ప్రాంతానికి నీరు వచ్చిందని, ఇళ్లు మంజూరు అయ్యాయని, ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. కేసీఆర్ దళితలకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.

### స్టేషన్ ఘన్‌పూర్‌లో మాట్లాడుతూ..

స్టేషన్ ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ విజయ భేరీ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్‌ను బీఆర్ఎస్ నాయకులే నమ్మడం లేదన్నారు. కేసీఆర్ మంత్రివర్గంలో దళితులకు స్థానం లేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ చేతిలో బందీ అయ్యిందని ఆవేదన వ్యకం చేశారు. కేసీఆర్ లాంటి దోపిడీదారు దేశంలోనే లేరని దుయ్యబట్టారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రానికి ఏం చేశారని మూడోసారి అధికారం ఇవ్వమని కేసీఆర్ అడుగుతున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్‌లో ఆరుగురు మహిళలకు టికెట్లు ఇస్తే కాంగ్రెస్ పార్టీ 12 మందికి అవకాశం కల్పించిందని రేవంత్ చెప్పారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో నలుగురు మహిళలకు మంత్రి పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళా సాధికారత ఉన్న చోటే అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. వైన్ షాపులు పెట్టి పేదల ఆస్తులను కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. ఘన్‌పూర్‌కు 100 పడకల ఆస్పత్రిని తీసుకు రాలేకపోయారని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. స్టేషన్ ఘన్‌పూర్‌కు డిగ్రీ కాలేజీ తెచ్చే బాధ్యత తాను తీసుకుంటామన్నారు.

# ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ముగిసింది

**మొదటిపేజీ తరువాయి**




ఓబిసి సమాజాన్ని కాంగ్రెస్ అవమానపరుస్తోంది. కోర్టు ఆదేశించిన తర్వాత కూడా ఆ పార్టీ క్షమాపణలు చెప్పడానికి నిరాకరించిందని గుర్తుచేశారు. రాష్ట్రంలోని బాఘెల్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకి ఓబీసీ సామాజికవర్గంపై ఎంత ద్వేషం ఉందో ఇదో ఉదాహరణ అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించింది కాంగ్రెస్సేనని, బాబాసాహెబ్ రాజకీయాల ను అంతం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని ప్రధాని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఓటు బ్యాంకు గురించి మాట్లాడిన ప్రధాని మోదీ ఓటు బ్యాంకు, బుజ్జగింపుల కోసం కాంగ్రెస్ ఏమైనా చేయగలదని అన్నారు. మొత్తం ఛత్తీస్‌గఢ్‌లో రెండు దశల్లో ఓటింగ్ జరగనుంది. వీటి ఫలితాలు డిసెంబర్ 3న వెల్లడికానున్నాయి. 20 స్థానాలకు మొదటి దశ పోలింగ్ గత వారం ముగిసింది. రాష్ట్రంలోని మిగిలిన 70 స్థానాలకు నవంబర్ 17న పోలింగ్ జరుగనుంది. ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పటికే ఎన్నికల నియమావళి అమల్లో ఉంది.

# పేదల ప్రాణాలతో... చెలగాటమాడొద్దు

**అమరావతి (ప్రశ్న న్యూస్) :** ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ బకాయిలపై పొలిటికల్ ఫైట్ మొదలైంది. బకాయిలు చెల్లించకపోతే ఈనెల 27 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపేస్తామని నెట్‌వర్క్ ఆస్పత్రులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి లేఖ రాశాయి. దీనిపై టీడీపీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ రియాక్ట్ అయ్యారు. పేదల ఆరోగ్యం, ప్రాణాలు చెలగాటం వద్దని వెంటనే ఆరోగ్యశ్రీ బకాయిలు విడుదల చేయాలని వైఆర్ఎస్‌సీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు గత ఆరునెలలుగా జగన్ ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయల మేర బకాయిలు పెట్టిందని ఆ బకాయిలు వెంటనే చెల్లించకపోతే ఈనెల 27వతేదీ నుంచి ఆరోగ్యశ్రీ కింద వైద్యసేవలు నిలిపివేస్తామని ఏపీ స్పెషాలిటీ హాస్పటల్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పందించిన నారా లోకేష్ వైఎస్ఆర్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇలాంటి పరిస్థితి రాష్ట్రం ఉన్న దుస్థితికి అద్దం పడుతోందన్నారు నారా లోకేష్. మహమ్మారి కరోనా సమయంలోనే సీఎం సొంత జిల్లా అయిన కడపలో ఆరోగ్యశ్రీ కింద వైద్యసేవలు అందించబడవని బోర్డులు పెట్టినప్పుడే సీఎం జగన్ పనితనం ఏంటి అన్నది ప్రజలకు అర్థమైపోయిందన్నారు. చేతగాని పాలనతో రాష్ట్ర ఖజానాను దివాలా తీయించారని ఆరోపించారు. సీఎం జగన్ ముఖం చూసి కాంట్రాక్టర్లు కూడా పరారయ్యారని విమర్శించారు. స్కూళ్లలో విద్యార్థులకు ఇంటర్నల్ ఎగ్జామ్స్ నిర్వహించేందుకు పేపర్లకు కూడా దిక్కులేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని తీవ్ర విమర్శలు చేశారు నారా లోకేష్. వాట్సాప్‌లో ప్రశ్నాపత్రాలను పంపించిన విచిత్రమైన పరిస్థితి ఏపీలో నెలకొందని అన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా అస్తవ్యస్థమైన ఆర్థిక విధానాలతో రాష్ట్ర పరిస్థితి పాతాళానికి పడేశారని అన్నారు. ఇప్పుడు ఆరోగ్యశ్రీ పథకానికి కూడా నిధులు కేటాయించకుండా నిరుపేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు నారా లోకేష్. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు చెల్లించాల్సిన వెయ్యి కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే విడుదల చేసి పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు టీడీపీ నేత నారా లోకేష్. ఆరోగ్యశ్రీ కింద రావాల్సిన బకాయిలు రూ.వెయ్యి కోట్ల వరకు ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసింది ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాల సంఘం. బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబుకు లేఖ రాసింది. అంతేకాదు వైద్య చికిత్సల ధరలు పెరిగిపోయాయని కనుక చికిత్సల ప్యాకేజీ ధరలు కూడా పెంచాలని కోరింది. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో కొన్ని ఆస్పత్రులు 60 నుంచి 90 శాతం ఆరోగ్యశ్రీపైనే ఆధారపడి ఉన్నాయని తెలిపింది. బిల్లుల పెండింగ్ పెట్టడం వల్ల ఆ ఆస్పత్రులు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయని విన్నవించుకుంది. బకాయిపడ్డ వెయ్యి కోట్లను కాస్త వెంటనే చెల్లించి సమస్యల పరిష్కారానికి సహకరించాలని లేఖలో కోరింది ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాల సంఘం. అలాగే 2013 నుంచి ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ ప్యాకేజీలు పెంచలేదని వెంటనే వాటిని పెంచాలి కోరింది. నెట్‌వర్క్ ఆస్పత్రుల సమస్యల పరిష్కారానికి జాయింట్ కమిటీని ఏర్పాటు చేయాలని కూడా విజ్ఞప్తి చేసింది.

# ఏపీలో పెరిగిన... విద్యుత్ డిమాండ్

**అమరావతి (ప్రశ్న న్యూస్) :** ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు సరిగా లేవు. పైగా ఎండలు మండుతున్నాయి. వర్షాకాలంలో కూడా ఉక్కపోత తప్పలేదు రాష్ట్ర ప్రజలు. దీంతో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. వాతావరణ మార్పుల కారణంగా వచ్చిన విద్యుత్ డిమాండ్ గరిష్టంగా 13,028 మెగావాట్లకు చేరింది. ఈ సమస్యను అధిగమించేందుకు విద్యుత్ ఎక్స్ఛేంజీలు, ఓపెన్ యాక్సెస్ ద్వారా విద్యుత్ కొనుగోలు చేశాయి. దీంతో విద్యుత్ సరఫరాకు సమస్య లేకుండా చేశాయని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు, ఆంధ్రప్రదేశ్‌లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంధన డిమాండ్‌పై రాష్ట్ర ఇంధన శాఖ ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్కో, ఏపీ డిస్కమ్‌లతో ఇటీవల సమీక్షా సమావేశం నిర్వహించింది. వివిధ కారణాల వల్ల విద్యుత్ డిమాండ్ ఇటీవలి కాలంలో అనూహ్యంగా పెరిగిందని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ కె.విజయానంద్ తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల 2023-24 సంవత్సరంలో నైరుతి రుతుపవనాల సీజన్‌లో తగిన వర్షపాతం లేకపోవడంతో ఇంధన డిమాండ్ పెరిగింది. ప్రధాన రిజర్వాయర్‌లకు ఇన్‌ఫ్లోలు లేవు. జూన్ నుంచి అక్టోబర్ వరకు రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా వేడిగాలులు వీస్తున్నాయి. ఈ క్లిష్ట సమయంలో కూడా వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్‌ను అందించామని అన్నారు విజయానంద్. గతేడాది అక్టోబర్‌తో పోలిస్తే ఈ ఏడాది విద్యుత్ వినియోగం 30.8 శాతం పెరిగిందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్‌టీపీపీ అత్యుత్తమ థర్మల్ ప్లాంటుగా గుర్తింపు సాధించిందని జెన్‌కో ఎండీ చక్రధర్‌బాబు చెప్పారు. విజయవాడ వీటీపీఎస్‌లో కొత్తగా నిర్మించిన 800 మెగావాట్ల థర్మల్ యూనిట్ పనితీరును కూడా పరిశీలిస్తున్నామన్నారు. డిసెంబరులో సీవోడీ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు.థర్మల్ ఉత్పత్తిని మెరుగుపరిచేందుకు, ఏపీ జెన్కో బొగ్గు నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తోందని, బొగ్గు నిరంతర సరఫరా కోసం బొగ్గు మంత్రిత్వ శాఖ, రైల్వేలతో సమన్వయం చేస్తోందని చెప్పారు. థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ఏప్రిల్ నుండి అక్టోబర్ 2023 వరకు 14,948 ఎంయూ నుండి 17,102 ఎంయూకి మెరుగుపడిందన్నారు. 2022-23 సంవత్సరంలో 93 శాతం (12.40 మిలియన్ టన్నులు) నుండి 96.52 శాతానికి (14.74 మిలియన్ టన్నులు) బొగ్గు అనుసంధానం మెరుగుపడిందని చెప్పారు.



# వారికి బాగా బలిసింది

**చిట్యాల (ప్రశ్న న్యూస్) :**
కాంగ్రెస్ నాయకులు బాగా బలిసి కొట్టుకుంటున్నారని, కర్నాటక నుంచి కాంట్రాక్టర్ల నుంచి బాగా పైసలు వచ్చిపడుతుండే సరికి కోమటిరెడ్డి బ్రదర్స్ ఎగిరెగిరి పడుతున్నారని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. డబ్బు సంచులు ఎక్కువ అవడంతో మిడిసి పడుతున్నారని అన్నారు. మంత్రి కేటీఆర్ నకిరేకల్ నియోజకవర్గం చిట్యాలలో మంగళవారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అరవై ఏళ్లు కాంగ్రెస్ పాలనలో గోస తీసినమని అన్నారు. మూడోసారి కేసీఆర్ గెలిస్తే పేద ప్రజలకు మంచి జరుగుతుందని మంత్రి కేటీఆర్ చెప్పారు. "తెల్ల కార్డు ఉంటే కేసీఆర్ బీమా ఇస్తాము. రైతు కూలీలకు భూమి లేకున్నా కేసీఆర్ బీమా వస్తుంది. అన్నపూర్ణ స్కీం కింద పేదలకు సన్న బియ్యం ఇస్తాము. వండి పెట్టుడు, మూతి తుడుచుడు తప్ప మొత్తం కేసీఆర్ ఇస్తాడు. ప్రతి ఆడబిడ్డలకు నెలకు మూడు వేలు ఇస్తాము. డిసెంబర్ 3 తర్వాత రైతు బంధు రూ.16 వేలు వస్తుంది. నకిరేకల్ నియోజకవర్గంలోనే రైతు బంధుకు రూ.వెయ్యి కోట్లు ఇచ్చినం. ఇక్కడ చిరుమర్తి లింగయ్యను గెలిపిస్తే చిట్యాలలో పాలిటెక్నిక్ కళాశాల వస్తది. చిట్యాల పై ఓవర్, బ్రాహ్మణ వెల్లెంల పూర్తి కావాలంటే బీఆర్ఎస్ కు ఓటు వెయ్యండి. ఉదయ సముద్రం, పిల్లాయిపల్లి అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. కాంగ్రెస్ కు ఓటేస్తే ముఖ్యమంత్రి ఎవడో తెలియదు. పోటీలో లేని జానారెడ్డి ముఖ్యమంత్రి అంట. ఉత్తమ్ గెలవక పోతే గడ్డం తీయను అన్నాడు. నల్గొండలో గెలిచేది కంచర్ల భూపాల్ రెడ్డే. మునుగోడులో గెలిచేది కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డే. డబ్బు మదం ఉన్న కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఓటమి తప్పదు. తెలంగాణలో రేవంత్ మూడు గంటల కరెంటు చాలు అంటుండు. కరెంటు కావాలా కాంగ్రెస్ కావాలా ఆలోచించుకోండి. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అంటే అరు నెలకు ఒక సీఎం గ్యారంటీ" అని మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# ఏది రాయో, ఏది రత్నమో తెలుసుకోండి



**హాలియా (ప్రశ్న న్యూస్) :** తెలంగాణలో రాబోయే ఎన్నికల గురించి ప్రతి గ్రామంలో చర్చ పెట్టాలని, ఏది నిజమో, ఏది రాయి, ఏది రత్నమో ప్రజలు తెలుసుకొని మరీ ఓట్లు వేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరని కేసీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియాలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మంగళవారం (నవంబర్ 14) సీఎం పాల్గొన్నారు. నాగార్జున సాగర్ బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌కు ఓటు వేయాలని కేసీఆర్ ప్రజల్ని కోరారు. ఆయన 70 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎవరు మంచి చేస్తారు ఎవరు నాశనం చేస్తారో ఆలోచన చేసి ఓటు వేయాలని అన్నారు. ఏ ఆలోచన లేకుండా ఆగమాగం ఓట్లు వేయొద్దని చెప్పారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఉన్న రోజుల్లో రూ.200 పింఛను పెద్దోళ్ల ముఖాన కొట్టి, మీ చావు మిమ్మల్ని చావమన్నదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ముందు ఆ పింఛనును రూ.వెయ్యి చేసి, ప్రస్తుతం రెండు వేలు ఇచ్చుకుంటున్నామని అన్నారు. మళ్లీ ఆ పింఛనును రూ.5 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. నోముల భగత్‌ను గెలిపిస్తే అందరి పింఛన్లు రూ.5 వేలకు పెరుగుతాయని చెప్పారు.

### కంటి వెలుగు ఎక్కడైనా చూశారా.?

కంటి వెలుగు కార్యక్రమాన్ని భారతదేశంలో ఎక్కడైనా నిర్వహించారా? అని కేసీఆర్ అడిగారు. 3 కోట్ల మందికి కళ్ల పరీక్షలు చేసి అవసరమైన 8 లక్షల మందికి కళ్ల అద్దాలు ఇచ్చామని గుర్తు చేశారు. అమ్మ ఒడి వాహనం వచ్చి తీసుకెళ్లి ప్రసవం చేయించి ఇంటికాడ దిగబెడుతున్నదని చెప్పారు. ఆడపిల్ల పుడితే రూ.13వేలు, పిల్లాడు పుడితే రూ.12 వేలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తుందని కేసీఆర్ గుర్తు చేశారు.రైతు బంధు, 24 విద్యుత్ అంశాలపై కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై కూడా సీఎం కేసీఆర్ మాట్లాడారు. రైతుబంధు దుబారా అని, 24 గంటల విద్యుత్ వద్దని 3 గంటలు చాలని పీసీసీ అధ్యక్షుడే చెబుతున్నారని వారి గోల్‌మాల్ మాటలు విని ఆగం కావొద్దని ప్రజలను కేసీఆర్ కోరారు. ఎన్నికలు పూర్తి కాగానే మార్చి నుంచి రేషన్ కార్డు దారులందరికీ సన్నబియ్యమే ఇస్తామని ప్రకటించారు.

### జానారెడ్డి కలలు

అందరూ చెప్పే మాటలు విని ఆగం అయితే ఐదేళ్లపాటు కష్టాల పాలే అవుతామని కేసీఆర్ చెప్పారు. అందుకే ఓటు వేసే ముందు అన్ని ఆలోచించి వేయాలని, అభివృద్ధిలో రాష్ట్రం ముందుకు వెళ్లేలా చేయాలని కోరారు. తెలంగాణ ఆత్మగౌరవం మళ్లీ నిలబెట్టాలని కోరారు. జానారెడ్డి సీఎం అవుతానని కలలు కంటున్నారని.. గతంలో జనారెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పి ఓడగొట్టారని గుర్తు చేశారు. అదే తరహాలో నాగార్జున సాగర్‌లో నోముల భగత్‌ను 70 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కేసీఆర్ పిలుపు ఇచ్చారు.